# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 150 | ఆదివారం, 13 ఏప్రిల్ 2024 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com


# వనజీవి అస్తమయం

## గుండెపోటుతో కన్నుమూత

ఇప్పటికే వివిధ కారణాలతో.. ఇద్దరు కుమారులు మృతి

శోక సంద్రంలో కుటుంబ సభ్యులు.. ప్రకృతి ప్రేమికులు, తెలంగాణ

## మనవరాళ్లకూ మొక్కల పేర్లు

## రామయ్య సేవలను గుర్తించిన ప్రభుత్వాలు

ఆరో తరగతి సాంఘీక శాస్త్రంలో.. వనజీవి గురించి పాఠ్యాంశం

మహారాష్ట్ర 9వ తరగతి పుస్తకంలోనూ పాఠ్యాంశంగా రామయ్య జీవితం

3 కోట్ల మొక్కలు నాటాలన్నదే.. తన లక్ష్యంగా పెట్టుకున్న రెడ్డిపల్లివాసి

ఇంతలోనే కన్నుమూసిన వనజీవికడసారి చూడటానికి తరలివస్తున్న జనాలు

ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ సహా.. సంతాపం తెలిపిన ప్రముఖులు

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** ధర్మో రక్షతి రక్షితః అని ప్రచారం చేస్తూ చెట్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వన ఉద్యమం చేసిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా

మిగతా 2వ పేజీలో



# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- మిమ్మల్ని చంపేస్తాం అంటూ..
- మెసేజ్‌పంపాడని ఫిర్యాదు



2

# రేవంత్.. నీ తరం కాదు

- ఎవరిని కదిలించినా.. ఇదే మాట చెబుతున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత



2

# వన జీవికి ప్రధాని నివాళి

రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి: మోడీ



2

# రాష్ట్ర సంక్షేమానికి విరోధులగా మారారు

సోషల్ మీడియాను ఉపయోగించుకొని మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు

అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు

బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్



2

# ఎంత స్పీడ్‌గా వచ్చారో.. అంతే స్పీడ్‌గా పడిపోయారు

ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే

రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం

ప్రజలు మళ్లీ కేసీఆరే కావాలి... రావాలంటున్నారు

టీజీపీఎస్సీ పరువునష్టం నోటీసులను ఖండిస్తున్నా

మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



2

# ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

- భారీగా పాల్గొన్న భక్తులు
- ఆర్టీసీ క్రాస్ రోడ్డులో
- స్వాగతం పలికిన ముస్లిం సోదరులు



2

# కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్..

రజతోత్సవ సభకు సభకు అనుమతి లేని కేటీఆర్ ఆవేదన

## రేవంత్‌పై కేటీఆర్ సవాల్

రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఆరోపణ




2

# వికాసమూ విఫలమేనా..?

దరఖాస్తుల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు

ముందుకు సాగని దరఖాస్తు ప్రక్రియ

ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు

ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం




2



2

# ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టు

కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

రాజాసింగ్‌తో విభేదాల్లేవ్

మేమంతా ఒకటే: కేంద్ర మంత్రి


# వారం రోజుల్లో సమాధానం చెప్పాలి లేదా క్షమాపణలు చెప్పాలి

బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు



2

# వనజీవి అస్తమయం



**మొదటిపేజీ తరువాయి**

అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రధాని మోదీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇరు రాష్ట్రాల మంత్రులు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ సహా పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వనజీవి రామయ్య ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి నివాసి. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. అయితే, ఇద్దరు కొడుకులూ ఇప్పటికే వివిధ కారణాలతో మృతిచెందారు. ఈ బాధలో ఉన్న ఆ కుటుంబానికి రామయ్య కన్నుమూతతో మరింత దిగ్భ్రాంతిలోకి వెళ్లింది. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇటు ప్రకృతి ప్రేమికులు, తెలుగు రాష్ట్రాలు రామయ్య మృతితో శోక సంద్రంలో మునిగిపోయాయి. రామయ్యను కడసారిగా చూసేందుకు భారీగా తరలివస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు.

**3 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా..**

రామయ్య పర్యావరణ ప్రేమికుడు. చెట్లు అంటే రామయ్యకు ఎనలేని అభిమానం. అందుకే ఆయన తన జీవితమంతా మొక్కలను నాటి వాటిని పెంచారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు జన్మించిన ఈయన మొక్కల మీద ప్రేమతో వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. కోటికి పైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారం చేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాలు, గ్రామాల్లో మొక్కలు నాటారు. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. ఇటు తన మనవళ్లు మనవరాళ్లకు కూడా చెట్ల పేరే పెట్టారు. రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఒకరి పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య, ఇంకో పాప పేరు కుబంధపుష్ప అని పేర్లు పెట్టారు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. రామయ్య సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం 1995లో వనసేవా అవార్డును ప్రదానం చేసింది. అదేవిధంగా 2017లో పద్మశ్రీని కూడా ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది.

**గౌరవ డాక్టరేట్ ప్రదానం**

ఈ పర్యావరణ ప్రేమికుడిని తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా సన్మానించింది. అనంతరం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకు గాను పలు సంస్థలు కూడా అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డును ప్రదానం చేసింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ కూడా రామయ్యకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది.

**హేళన చేసిన చేతులే చప్పట్లు**

రామయ్య 5వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ సమయంలో ఓ టీచర్ చెట్ల పెంపకం, వాటి ప్రాముఖ్యత గురించి వివరించడంతో తన లక్ష్యం చెట్ల పెంపకంగా మార్చుకున్నారు. అప్పటి నుంచి అదే దిశగా ముందుకెళ్లారు. కుండలు చేస్తూ, పాలు అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ చెట్లను పెంచారు. మొదటగా తన ఇంటి పరిసరాల్లోనే చెట్లను పెంచారు. ఆ తరువాత ఇతర ప్రాంతాల్లో పెంచుతూ వచ్చారు. ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ చెట్లు పెట్టి, వాటిని పోషించేవారు. ఆ సమయంలో కొంతమంది హేళన చేసినా ఆయనేం పట్టించుకోలేదు. తనకు నచ్చిన దారిలోనే వెళ్లారు. చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యతను వివరిస్తూ రాసిన ఉన్న ఓ కవచాన్ని ధరిస్తూ ముందుకు సాగారు. చివరకు చెట్లను పెంచేందుకు తన పిల్లల పోషణను కూడా పక్కనబెట్టారు. కోటికి పైగా మొక్కలు నాటి భావి తరాలకు ఆదర్శంగా నిలిచారు.

## కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్.. రజతోత్సవ సభకు అనుమతివ్వలేదని ఆరోపణ

- **రజతోత్సవ సభకు సభకు అనుమతి లేని కేటీఆర్ ఆవేదన**
- **రేవంత్‌పై కేటీఆర్ సవాల్**
- **రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఆరోపణ**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి అప్లై చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. "రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమే," అని స్పష్టం చేశారు.

RTC బస్సుల కోసం ఇప్పటికే ₹10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీఆర్, "ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం" అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "పెద్ద ఫేక్"గా అభివర్ణించిన కేటీఆర్, ఆయన బదులుగా "అపరిచితుడు" అని విమర్శించారు.


తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యల ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. "బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి," అంటూ సవాల్ విసిరారు.

## వన జీవికి ప్రధాని నివాళి

- **రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి: మోడీ**

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య ఈ ఉదయం గుండెపోటుతో కన్ను మూసిన సంగతి తెలిసిందే. మొక్కలు నాటడమే పరమావధిగా భావించిన రామయ్య మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. దరిపల్లి రామయ్య సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా గుర్తుండిపోతారని కీర్తించారు. లక్షలాది చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం ఇచ్చారని కొనియాడారు.






## రేవంత్.. నీ తరం కాదు

- **ఎవరిని కదిలించినా.. ఇదే మాట చెబుతున్నారు**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఫైరయ్యారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో కేసీఆర్ పేరును చేరివేయడం సీఎం రేవంత్‌రెడ్డి తరం కాదని.. సూర్యచంద్రులు ఉన్నంతకాలం, తెలంగాణ పదం వినిపిస్తున్నంతకాలం కేసీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. కేసీఆర్ ఏం చేసిండో.. రేవంత్‌రెడ్డి ఏం చేస్తుండో ప్రజలకు క్లియర్ కట్టుగా అర్థమైపోయిందన్నారు. పది సంవత్సరాలు కేసీఆర్ పాలన చూసినాం.. ఏడాదిన్న రేవంత్‌రెడ్డి పాలన చూస్తున్నాం.. సంవత్సరం నుండి ఎవరిని కదిలించినా కేసీఆర్‌ను ఓడగొట్టుకుని తప్పు చేశామని అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లి ఎవరిని అడిగినా ఇదే మాట చెబుతున్నారన్నారు. ప్రతి పనిలో కేసీఆర్ కనిపిస్తున్నారని ఆమె అన్నారు.





## వారం రోజుల్లో సమాధానం చెప్పాలి లేదా క్షమాపణలు చెప్పాలి

- **బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. తమ నోటీసులకు వారం రోజుల్లో సమాధానం ఇచ్చి, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఒకవేళ వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది.






## ఎంత స్పీడ్‌గా వచ్చారో.. అంతే స్పీడ్‌గా పడిపోయారు

- **ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే**
- **రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం**
- **ప్రజలు మళ్లీ కేసీఆరే కావాలి... రావాలంటున్నారు**
- **టీజీపీఎస్సీ పరువునష్టం నోటీసులను ఖండిస్తున్నా**
- **మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**



కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. శనివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవం సందర్భంగా జన సమీకరణపై సిద్దిపేట పట్టణ, చిన్న కోడూరు మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మళ్ళీ కేసీఆర్ కావాలి... రావాలంటున్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న జెండా గులాబీ జెండా. ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో.. అంతే స్పీడ్ గా పడిపోయింది. ప్రతి ఒక్కరి నోట.. ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే మాటనే. రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం. 24 గంటల కరెంట్ కు, రైతు బంధుకు, రూ. 2 వేల పెన్షన్ కు, మిషన్ భగీరథకు కేసీఆర్ బ్రాండ్ అంబాసిడర్. ఓట్ ఫర్ నోట్ కు బూతులకు, లగచర్ల రైతులను జైల్లో పెట్టిన, హైడ్రాతో పేదోళ్ల ఇల్లు కూల్చిన, అడవులు నరికిన బ్రాండ్ అంబా సిడర్ రేవంత్ రెడ్డి. ఎన్నికల ముందు వాగ్దానాలు.. ఎన్నికల తరవాత ఎగవేతల రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబా సిడర్. అబద్దాల అంబాసిడర్ రేవంత్ రెడ్డి. గులాబీ జెండా కు ఘన కీర్తి ఉన్న గడ్డ సిద్దిపేట. 25 ఏళ్ల కీర్తి సిద్దిపేట మట్టి బిడ్డలకే ఘనతే. రజతోత్సవం మహాసభకు పెద్ద ఎత్తున తరలుదాం. 27న పల్లె పల్లె నా.. వార్డ్ వార్డ్ నా గులాబీ జెండా ఎగరాలి' అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

అదేవిధంగా గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు ఇవ్వడంపై కూడా ఆయన స్పందించారు. రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రూప్ 1 అభ్యర్థుల తరపున అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే నియంతృత్వ పాలనను కొనసాగిస్తారా? క్రిమినల్ కేసులు అంటూ బెదిరిస్తారా? అంటూ ఆయన నిలదీశారు. న్యాయపరంగా అటువంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

- **భారీగా పాల్గొన్న భక్తులు**
- **ఆర్టీసీ క్రాస్ రోడ్డులో స్వాగతం పలికిన ముస్లిం సోదరులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

హైదరాబాద్ నగరంలో నిర్వహించిన వీరహనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. 12 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ కొనసాగింది. గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కాగా, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో హనుమాన్ శోభాయాత్రకు ముస్లిం సోదరులు స్వాగతం పలికి మతసామరస్యాన్ని చాటారు. ఈ యాత్రకు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో పోలీసులు అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టు

- **కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ రాజాసింగ్‌తో విభేదాల్లేవ్**
- **మేమంతా ఒకటే: కేంద్ర మంత్రి**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

ఎమ్మెల్యే రాజా సింగ్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ పొగడ్తల వర్షం కురిపించారు. తమ మధ్య ఎటువంటి విభేదాల్లేవన్నారు. తామంతా ఒకటేనని తేల్చిచెప్పారు. శనివారం రాజాసింగ్‌తో కలిసి ఆయన ఆకాశ్‌పురి హనుమాన్ గుడిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల బ్రోకర్ ఎవరో కేటీఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే ధైర్యం కేటీఆర్‌కు లేదా? అని ప్రశ్నించారు.





## రాష్ట్ర సంక్షేమానికి విరోధులగా మారారు

- **సోషల్ మీడియాను ఉపయోగించుకొని**
- **మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు**
- **అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు**
- **బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**



బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బాధ్యతాయుతంగా పని చేయాలని మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ప్రకృతి కాలుష్యం తరిమి కొట్టాలని, మూసీ పరివాహక ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని ప్రభుత్వం ముందుకు నడుస్తుంది. అభివృద్ధిని అడ్డుకోవాలని, బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర సంక్షేమానికి విరోధులగా మారారు. హెచ్ సీయూ ప్రభుత్వ భూమి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరికి తెలుసు. తొమ్మిది ఏండ్ల క్రితం రాజస్థాన్ లో చనిపోయిన జింక పిల్లను హెచ్‌సీయూలో చనిపోయినట్లు చూపించారు. ఏనుగులు హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు ఏఐ ద్వారా చూపించారు. సోషల్ మీడియాను ఉపయోగించుకొని మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు. రూ. 5200 కోట్ల భూమిని రూ. 30 వేల కోట్లకు చూపించారని కేటీఆర్ అంటుండు. సీబీఐ (సెక్యూరిటీ బ్యూరో ఆఫ్ ఇండియా) అనే రియలేస్టేట్ సంస్థ ద్వారా చేసిన సర్వే ప్రకారం రూ. 23 వేల కోట్ల వాల్యూ వచ్చింది. సెబీ, ఆర్బీఐ నిర్ధారణ చేసింది. లోన్ ఐసీఐసీఐ బ్యాంక్ ఇవ్వలేదు. హెచ్‌సీయూ భూమిపై సుప్రీం కోర్టులో ఏవిధమైన వాద్యాలు లేవు. టీజీఐఐసీ మార్కెట్ ఫోర్ సెస్ ద్వారా 37 అంతర్జాతీయ సంస్థల నుండి ముచువల్ పెట్టుబడులు బాండ్ల ద్వారా ప్రభుత్వం సేకరించింది. తక్కువ ఇంట్రెస్ట్ తో ప్రభుత్వ సంక్షేమం కోసం నిధులు సేకరించాం. డివేంచేర్ ట్రస్టీ హెచ్‌సీయూ భూములు ప్రభుత్వానియేనని క్లీయర్ గా చెప్పింది. 5 డిసెంబర్ 2024లో 9 వేల 995 కోట్ల బాండ్ల ద్వారా నిధులను సేకరించింది ప్రభుత్వం. 9.35 ఇంట్రెస్ట్ తో నిధులు సేకరణ జరిగింది. సెబీలో రిజిస్టర్ అయిన మర్చంట్ బ్యాంకర్ ను టీజీఐఐసీ నియమించుకుంది. ట్రస్ట్ ఇన్వెస్ట్ ఇండస్ట్రీ సంస్థ ఇతర రాష్ట్రాలకు నిధులు సమకూర్చింది. రైతుల సంక్షేమం,రైతు భరోసా, రైతు ఋణమాపి కి ఆ నిధులను ఉపయోగించాం. ఆర్‌ఈసీ, పీఎఫ్ సీ బీఓబీ నుంచి 10.09 శాతంకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంది. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఇంట్రెస్ట్ కు తీసుకుంది. టీజీఐఐసీ ద్వారా 8,476 కోట్ల రూపాయలు ప్రభుత్వం తీసుకుంది. వాటిలో ఋణమాఫీకి రూ. 2 వేల 146 కోట్లు. రైతు భరోసా కు 5వేల 463 కోట్లు ఉపయోగించుకుంది. సన్నబియ్యం కోసం 947 కోట్లరూపాయలు ప్రభుత్వం ఉపయోగించింది. సీఎం రేవంత్ రెడ్డి దురదృష్టితో అభివృద్ధి చేస్తా అంటే అడ్డుకుంటున్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎందుకు విషం కక్కుతున్నారు' అంటూ శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు.

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- **మిమ్మల్ని చంపేస్తాం అంటూ..**
- **మెసేజ్‌పంపాడని ఫిర్యాదు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

సోషల్‌మీడియాలో తమకు పబ్లిసిటీ కల్పిస్తానంటూ వచ్చిన వ్యక్తి తమను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని ఎమ్మెల్సీ విజయశాంతి భర్త ఎంవీ శ్రీనివాస ప్రసాద్ బంజారాహిల్స్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగేండ్ల కింద చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి కంటెంట్ క్రియేటర్ పేరుతో తమని సంప్రదించాడని, రాజకీయ, వ్యాపార రంగాల్లో పబ్లిసిటీ కల్పిస్తాననడంతో అంగీకరించామన్నారు. అయితే ఆయనతో ఎటువంటి ఒప్పందం చేసుకోలేదన్నారు. తాము బీజేపీలో ఉన్నప్పుడు పరిచయమయ్యాడని, కంటెంట్ నచ్చకపోవడంతో కొన్నాళ్ల తర్వాత ఆయన సేవలను వినియోగించుకోవడం ఆపేశామన్నారు. కాగా, తాజాగా పెండింగ్‌బిల్లులు క్లియర్‌చేయకపోతే చంపేస్తానంటూ మెసేజ్‌పంపాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వికాసమూ విఫలమేనా..?

- **దరఖాస్తుల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు**
- **ముందుకు సాగని దరఖాస్తు ప్రక్రియ**
- **ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు**
- **ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువవికాసాన్ని ప్రారంభించారు. ధరఖాస్తు చేసుకుంటే లోన్ ఇస్తామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ మేరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తుల గడువు ఈ నెల 14తో ముగియనుంది. అయితే, దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. పలు మార్లు అప్లికేషన్ చివరి దశకు వెళ్లిన తరువాత సర్వర్ మొరాయించడంతో దరఖాస్తుదారులకు ఇబ్బంది తప్పడంలేదు. దరఖాస్తు సమర్పించిన తరువాత అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ కావడంలేదు. తిరిగి మళ్లీ దరఖాస్తు చేస్తే ఆల్రెడీ అప్లై చేసినట్లు వస్తోందంటూ దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వెంటనే క్లారిటీ ఇవ్వాలని, గడువు పెంచాలని కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీ ల మారిన కలెక్టర్...





**మెదక్ ఏప్రిల్ 12 (ప్రజా స్వరం** )రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలన, కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి సెంటర్ తనిఖీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన అడవిలోకి వెళ్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న ట్రాంచ్ పనులను పరిశీలించారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని చెప్పారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ పర్వతాపూర్ గ్రామంలో 160 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. 5 మీటర్స్ పొడవు, 1 మీటర్ వెడల్పు , 0.5 మీటర్ లోతు పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. స్వయంగా అక్కడ తీసిన ట్రెంచ్ ల కొలతలు టేప్ తో కొలచి సంతృప్తి వ్యక్తం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్లో చిన్నారుల మేధస్సును పాటలు పద్యాల రూపంలో పరీక్షించి అంగన్వాడీ పనితీరు పట్ల ఆదర్శంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, ఏపీవో శంకరయ్య, టెక్ని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ బస్తీ బాట...

- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సుదర్శన్ రెడ్డి
- బీజేపీని ఆదరించి మరిన్ని సంక్షేమ పథకాలు , అభివృద్ధి పనులు పొందాలని పిలుపు

**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాస్వరం ) :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణ లో అమలవుతున్న అనేక పథకాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని బీజేపీ నాయకులు ,మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ వెస్ట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కమల్ అధ్వర్యంలో జరిగిన బీజేపీ గావ్ ఛలో... బస్తీ ఛలో... కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులతో కలిసి వివిధ బస్తీలలో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా కోట్లాది రూపాయలతో కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వికసిత్ భారత్ అభియాన్ లో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేగవంతమైన అభివృద్ధికి కంకనబద్ధులై పనిచేస్తున్న ప్రధాని మోదీ గారి కృషిని తెలంగాణలోని ప్రతి బస్తీకి,పల్లెకు చేరవేసే లక్ష్యంతో బీజేపీ నాయకులం కార్యకర్తలందరం పనిచేయబోతున్నామని అన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందేందుకు ఎటువంటి తాకట్టులేకుండా ముద్రా యోజన పథకం ద్వారా రుణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణి, దేశంలో లక్షలాది కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ల నిర్మాణం, పెద్ద ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్రంలో పెద్ద పేట వేస్తున్న నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజలు ఎంతో రుణ పడి ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల మొన్నటి వరకు బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీల మోస పూరిత మాటలు నమ్మి ఆయా పార్టీలకు ఓట్లు వేయడం వల్ల ఇంకా పెద్ద ఎత్తున జరగాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమల్లోకి రావడం లేదని ఇప్పటి నుంచి వచ్చే ఏ ఎన్నికలైనా సరే బీజేపీ కి ఓట్లు అభివృద్ధికి సహకరించాలన్నారు. బీజేపీని ఆదరించి మరిన్ని సంక్షేమ పథకాలు , అభివృద్ధి పనులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జవహర్ నగర్ వెస్ట్ అధ్యక్షులు కమల్,బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్ నాయకులు సంతోష్ గుప్తా,నికిత యాదవ్,తాటి బలరాం,పురం ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కవిత

**మనోహరాబాద్ , ఏప్రిల్ 12 (ప్రజా స్వరం) :**మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కూచారం గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన కవితకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ తల్లి మాదిరా....సవితి తల్లి మీదిరా.... అంటూ ఎమ్మెల్సి కవిత నినాదాలు చేశారు.అనంతరం గ్రామంలోని కోదండ రామాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు హారతి తో పాటు ఎమ్మెల్సీ కవిత ను శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కూచారం గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ జెడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ , ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, కొట్టాల యాదగిరి లతోపాటు గ్రామ ప్రజలు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముగ్గురు వైద్య, సిబ్బంది సస్పెండ్..

- అనధికారికంగా విధులు గైర్హాజరు...
- ఆసుపత్రికి తాళం పై కలెక్టర్ ఆగ్రహం...

**మెదక్ ఏప్రిల్ 12 (ప్రజా స్వరం)**అనధికారకంగా ఉద్యోగులు విధులకు గైరాజర్ అయితే కఠిన చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రం గోల్కొండ వీధి లోని బస్తీ దవాఖాన ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ పరిశీలన చేయనప్పుడు ఆసుపత్రి తాళం వేసి ఉండటం, ఆస్పత్రి పని తీరుపై చుట్టుపక్కల ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్ న విధులకు రాకుండా ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారు విధులకు హాజరు కాని ఈ ముగ్గురు వైద్య, సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను క్రమశిక్షణగా నిర్వహించాలని, అప్పుడే తమ వృత్తి ధర్మానికి న్యాయం చేసిన వారు అవుతామని ప్రజలు నమ్మకాన్ని చేరుకుంటామని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని వైద్య సిబ్బంది తమ విధి నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు.







# మేడ్చల్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాస్వరం ) :**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభ యాత్ర పట్టణంలోని సంతోషి మాత దేవాలయం నుండి ప్రారంభమై బొద్రాయి చౌరస్తా మీదుగా వీకర్ సెక్షన్ చేరుకున్నారు. అక్కడి నుండి జాతీయ రహదారి మీదుగా చెరువు కట్ట పైన ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద ముగించారు.జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా హనుమాన్ శోభ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యువకులంతా ఒక తాటి పైకి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మరియు పోలీసు సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

**కండ్లకోయలో**

మండలంలోని కండ్లకోయలో గల హనుమాన్ ఆలయంలో జరిగిన వేడుకల్లో మాజీ కౌన్సిలర్ సముద్రాల హంసా కృష్ణ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత.

- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది.
- డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు.
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి....




**మెదక్ ఏప్రిల్ 12 (ప్రజా స్వరం )**డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా శనివారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పునకు కృషి చేస్తామని అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# పదకొండేళ్లకు తరవాత తల్లిదండ్రుల వద్ద కు కొడుకు....

- తన కళ్ల పై తను నిలబడేందుకే ఇంటిని వదిలి....
- పోలీస్ లు సహకారంతో తేజ సాయి
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కథ సుఖాంతం....
- పోలీస్ ల పనితీరు పలువురి ప్రశంసలు...

**మెదక్ ఏప్రిల్ 12 (ప్రజా స్వరం)** ఇంజనీరింగ్ చదువుతున్న యువకుడు తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు.. పదకొండేళ్లుగా ఆచూకీ లేదు.. ఎక్కడ ఉన్నాడో తెలియని తల్లితండ్రులు ఆశలు వదులుకున్న తరుణంలో రంగంలోకి దిగిన పోలీస్ వారం రోజుల్లో యువకుడి ఆచూకీ పట్టుకొని పదకొండేళ్ల నిరీక్షణకు పోలీస్ లు తెర దించారు. ఇందుకు సంబంధించిన వివరాలను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడకు చెందిన కూనమనేని శారద, శ్రీనివాస్ రావు ల కుమారుడు కూనమనేని తేజ సాయి డి అర్ కే ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం 2014 లో చేసాడు. తల్లిదండ్రుల పై భారం కావద్దన్న ఉద్దేశ్యం తో 7 సెప్టెంబర్ 2024 లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళ పాటు ఆచూకీ కోసం గాలించినా.. ఎలాంటి సమాచారం లేకపోవడం తో తిరిగి వస్తాడని ఆశ తో ఉన్నాడు. పదేళ్లు గడిచిపోయినా తేజ సాయి కి సంబంధించి ఎలాంటి సమాచారం లేకపోవడం తో 3 ఎప్రిల్ 2025 న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కు ఫిర్యాదు చేశాడు. పదకొండేళ్లుగా ఆచూకీ లేకుండా పోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఎందుకు వెళ్ళాడు.. ఏమి జరిగింది అన్న దాని తేల్చేందుకు పోలీస్ లు చాలెంజ్ గా తీసుకొని విచారణ చేపట్టారు. సాంకేతికతను వినియోగించి తేజ సాయి బెంగళూరు లో ఉన్నట్టు గుర్తించి తల్లి దండ్రులకు అప్పగించారు. పదకొండేళ్ల పాటుగా మిస్టరీగా ఉన్న ఆచూకీ కి పోలీస్ లు తెర దించారు. లక్ష్య సాధన కోసమే వెళ్ళా.. తేజ సాయి జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్న లక్ష్యం తోనే ఇంటి నుంచి వెళ్ళిపోయాను. బెంగళూరు లో ఉంటూ అక్కడే జీవనం సాగిస్తున్నట్టు చెప్పాడు. తల్లిదండ్రుల పై ఆధారపడకుండా ఏదైనా సాధించాలన్న ఉద్దేశ్యంతో వెళ్ళాను. ఆర్థికంగా బలోపేతం ఆయన తర్వాతనే ఇరవై ఏళ్లకు వస్తానని లక్ష్యం పెట్టుకున్నట్టు చెప్పాడు. ఇక తల్లిదండ్రుల వద్దనే ఉంటానని తెలిపారు.

**పాత పేరుతో కొనసాగడం వల్లే ఆచూకీ..**

పదకొండేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్ళిపోయిన తేజ సాయి బెంగళూరు లో జీవనం సాగుతూ అక్కడే పాత పేరుతోనే కొనసాగాడు. పేరు మార్చుకోకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తేజ సాయి ఆచూకీ లభ్యమైనట్టు ఎస్పీ చెప్పారు. వారం రోజుల క్రితం నమోదైన మిస్సింగ్ కేసు ను రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ల కృషి ఫలితంగా తేజ సాయి ఆచూకీ లభ్యం అయినట్టు చెప్పారు. పదకొండేళ్ల మిస్టరీని వారం రోజుల్లో ఛేదించిన పోలీస్ లను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.



# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం

**మేడ్చల్, ఏప్రిల్ 12 (ప్రజాస్వరం ) :** ఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో లక్ష్మి నర్సింహా స్వామి కాలనీ లో జై బాపు ,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర జరిగింది ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఫహీంలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గణేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




**నార్సింగి ఏప్రిల్ 12 (ప్రజా స్వరం) :** నార్సింగి మండల పరిధిలోని శేరిపల్లి లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని వేద పండితులు సాయి శర్మ ఆధ్వర్యంలో గౌరీ పూజ, గణపతి పూజ, స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, సింధూరం, పుష్పాలతో అలంకరణ, పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి సాయి శర్మ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఉదయం గణపతి పూజ, గౌరీ పూజ, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, సింధూర పూజ నిర్వహించడం జరిగిందని, అనంతరం మహిళలంతా కలిసి గంట హారతి అనే నూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గంటలు వాయిస్తూ హారతి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. స్వామి వారి కృప కటాక్షాలతో గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామం లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, కమిటీ సభ్యులు వెంకటేశం, అరుణ్ యాదవ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, రాజు, ప్రతాప్, నవీన్, చంద్రం, శ్రీరాం సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు..!

- ఘనంగా దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు.
- భక్తులతో కిటకిటలాడిన మహమ్మాయిదేవి ఆలయం.
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు.
- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన ప్రత్యేక పోలీసు బందోబస్తు.



**సుల్తానాబాద్, ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** గత నాలుగు రోజుల నుంచి వైభవంగా జరుగుతున్న శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శనివారం ముగియడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అలాగే దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావడంతో మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మహా పూర్ణాహుతి హోమం, మహా మంత్రపుష్పం, నాకబలి, వసంతోత్సవం, నక్షత్రహారతి, త్రిశూలస్నానం, పల్లకిసేవ తదితర కార్యక్రమాలు వేద పండితులు మంత్రోచ్చరణాల నడుమ మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో మహమ్మాయిదేవికి మహాపడి నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. మహమ్మాయి దేవాలయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులు క్యూలైన్ లో మొక్కులు చెల్లించుకుని, మహమ్మాయిదేవికి ఓడిబియ్యం సమర్పించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు చేశారు. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు, దేవరకొండ రాధాకృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీధరాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచార్యులు, చిన్నకల్వల మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులను బానిసలు చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

**మే 20న అఖిల భారత సమ్మె**

**విశాఖపట్నం,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** కార్మికులను బానిసలుగా చేసేటటువంటి లేబర్ కోడ్సును తక్షణమే రద్దు చేయాలని,ఈ మేరకు అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న అఖిలభారత సమ్మె జరగనున్నట్టు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తెలుపారు.స్థానిక జగదాంబ జంక్షన్ వద్ద గల సిఐటియు కార్యాలయంలో శనివారం లేబర్ కోడ్స్ రద్దుచేయాలని, అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుమార్ మీడియాతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు.ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారు అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాలు బేరమాడే హక్కు,కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ,సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కోల్పోతారన్నారు. అందుకే కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఈ లేబర్ కోడ్స్ ను రద్దు కోరుతూ సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మెను జయప్రదం చేయడం ద్వారా మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోసం కార్మిక వర్గంలోకి విషయాలను తీసుకు వెళ్లేందుకు పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేఎం శ్రీనివాసరావు ,ఆర్ కె ఎస్ వి కుమార్,కోశాధికారి జ్యోతేశ్వరావు,జిల్లా కార్యదర్శిలు బి.జగన్, జి అప్పలరాజు, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కో కన్వీనర్ కుమార మంగళం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్..
## ఎలాంటి షూరిటీ లేకుండా 20 లక్షల రుణం

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** ఎలాంటి గ్యారెంటీ లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రుణాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి ముద్ర యోజన పి ఎం ఎం వై పథకాన్ని అమలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ పథకంలో గత ఏడాది తరుణ్ ప్లస్ విభాగాన్ని ప్రారంభించడం జరిగింది. దీని ద్వారా 20 లక్షల వరకు లోన్ సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే ఈ తరుణ్ ప్లస్ విభాగం ప్రారంభించిన కేవలం నాలుగు నెలల్లోనే ఏకంగా 25 వేల మందికి ఇప్పటివరకు రుణాలను మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం సొంతంగా వ్యాపారం చేయాలనుకునే వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఇప్పటివరకు అనేక రకాల పథకాలను అమలు చేసింది. ఈ పథకాలలో అత్యంత ఆదరణ పొందిన పథకం ప్రధానమంత్రి ముద్ర యోజన. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గత ఏడాది జులై 2024లో ఎక్కువ మొత్తంలో రుణాలు అవసరమైన వారికి ఉపయోగపడేలాగా వార్షిక బడ్జెట్లో ఒక కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రధానమంత్రి ముద్ర యోజనకు చెందిన తరుణ్ ప్లస్ విభాగం కింద రుణాల పరిమితిని రెట్టింపు చేసి 20 లక్షలకు పెంచినట్లు తెలిపారు. బడ్జెట్ పూర్తయిన తర్వాత తరుణ్ ప్లేస్ పథకాన్ని అక్టోబర్ 25, 2024 నోటిఫై చేయడం జరిగింది. ప్రధానమంత్రి ముద్ర యోజన తరుణ్ ప్లస్ విభాగం నోటిఫై చేసిన కేవలం నాలుగు నెలల లోనే 25వేల మందికి రుణాలను మంజూరు చేయడం విశేషం. 202425 లో నాలుగు నెలల్లోనే ఈ ఘనత అందుకున్నట్లు ఆర్థిక సేవలో విభాగం కార్యదర్శి ఎం నాగరాజు చెప్పుకొచ్చారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలో రూ. 3790 కోట్ల నిధులను 24,557 మందికి కొత్త రుణ వినియోగదారులకు అందించినట్లు చెప్పుకొచ్చారు.




## పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ప్రజలతో కలిసి పని చేస్తా : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**పెద్దేముల్ ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** పార్టీ ప్రభుత్వం ఏదైనా ఉన్న ఎమ్మెల్యే, మంత్రులతో కలిసి గ్రామాలు అభివృద్ధి చెందేందుకు అన్ని పార్టీ వర్గాలను కలుపుకుని పనిచేసి గ్రామాలను అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్తానని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్, నర్సాపూర్, గాజీపూర్ గ్రామాలలో ఎంపీ విధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన, అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు,రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అంతారం లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పల్లె నుంచి పట్నం వరకు అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం నిధుల నిధులు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలు పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసే పనులను ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించాలన్నారు. అలా చేయడం వల్ల రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో భాజపా నుంచే గెలిపించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వీరప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి రామచందర్, యాదయ్య, తడకల శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉప్పరి రవి, ఉప్పరి వీరేశం, మల్లేశం, సంగమేశ్వర్,శివరాజ్, నరసింహ భూమా, పరశురాం, కృష్ణ, అంజి, వివిధ గ్రామాల కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు జైలుకి.. భర్త కాటికి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

కడుపున పుట్టిన కొడుకు చివరి వరకు వెన్నంటి ఉండి వృద్ధాప్యంలో జీవ గంజి పోసి సాకుతాడని తండ్రి భావిస్తే.. కన్నకొడుకే కాలయముడుగా మారి తండ్రిని హతమార్చాడు. దీంతో కొడుకును పోలీసులు జైలుకు పంపించగా భార్య తన భర్తకు అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన కిషన్ దాస్ పేటలో శనివారం చోటు చేసుకుంది. పూర్తివివరాల్లోకెళితే ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేట వడ్డెర కులానికి చెందిన కుంచపు కనకయ్య (50) హమాలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కనకయ్య కొడుకు పర్శరాములు మటన్ కొట్టే కూలిపని చేసుకుంటూ జీవించేవాడు. శుక్రవారం తండ్రి కొడుకుల మధ్య మాట మాట పెరగడంతో ఆవేశానికి లోనై ఇంటి ఆరు బయట ఉన్న చేతి కర్రతో తల పై బాదడంతో ప్రాణాలు కోల్పోయాడు. తండ్రి మృతికి కారణమైన కుమారుడిని పోలీసులు జైలుకు పంపించగా మృతుడికి ఆయన భార్య దేవవ్వ వారి ఆచారం ప్రకారం ఖననం చేసి అంత్యక్రియలు నిర్వహించడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇలాంటి కొడుకులు పుట్టినా కానీ లాభం లేదని ఇలాంటి వాడిని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు పోలీసులను కోరారు.

## పోస్ట్ ఆఫీస్ లో అదిరిపోయే స్కీమ్..
## అతి చిన్న పెట్టుబడితో ప్రతి నెల ₹ 9,250



**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** సామాన్య ప్రజలకు ప్రతినెల మంచి ఆదాయం కల్పించడం కోసం పోస్ట్ ఆఫీస్ ఇప్పటివరకు అనేక రకాల పథకాలను అమలు చేసింది. తాజాగా ప్రతినెలా కొంత ఆదాయం చేతికి రావాలని కోరుకునే వారికి పోస్ట్ ఆఫీస్ లో ఉండే ఈ పథకం చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. చిన్న పెట్టుబడిదారులను ఆదుకోవడానికి అలాగే వాళ్లకు ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని కల్పించడానికి పోస్ట్ ఆఫీస్ ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. 2025లో పోస్ట్ ఆఫీస్ అప్డేటెడ్ మంత్లీ ఇన్కమ్ స్కీము పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం కింద ఆ పెట్టుబడి పెట్టిన వాళ్లకు రిటర్న్స్ అందిస్తుంది. ఈ పథకంలో చాలా తక్కువ రిస్క్ ఉంటుంది అని చెప్పొచ్చు. రిస్కు తీసుకోవడం ఇష్టం లేని వాళ్ళకి అలాగే రిటైర్మెంట్ అయిన వాళ్ళకి ప్రతినెలా కొంత ఆదాయం చేతికి అందేలాగా కోరుకునే వారికి ఇది చాలా అద్భుతమైన ఆప్షన్ అని చెప్పొచ్చు. ఈ పథకం భారత ప్రభుత్వం తీసుకువచ్చిన సేవింగ్స్ పథకం. స్టాక్ మార్కెట్ తో సంబంధం లేకుండా ఈ పథకంలో ఐదు సంవత్సరాల పాటు ఫిక్స్డ్ మంత్లీ ఇన్కమ్ పొందవచ్చు. ఈ పథకంలో గ్యారెంటీ రిటర్న్స్ పొందవచ్చు. అలాగే ఐదు సంవత్సరాల పిరియడ్లో వడ్డీ రేటు కూడా అలాగే ఉంటుంది. కేవలం వెయ్యి రూపాయల పెట్టుబడితో కూడా ఈ పథకాన్ని ప్రారంభించవచ్చు. అలాగే జాయింట్ అకౌంట్ లో గరిష్టంగా 15 లక్షల వరకు కూడా పెట్టుబడి పెట్టుకోవచ్చు. ఒక వ్యక్తి లేదా ఇద్దరు వ్యక్తులతో కలిసి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. ఒక ఏడాదికి పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ పథకం 7.7% వడ్డీని అందిస్తుంది. మీకు నెలవారి వచ్చే ఆదాయం మీరు పెట్టుబడి పెట్టే అమౌంట్ పై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మీరు 1,50,000 పెట్టుబడి పెడితే మీకు ప్రతి నెల రు.962.50 వస్తుంది. అలాగే ఒకవేళ మూడు లక్షలు పెట్టుబడి పెట్టినట్లయితే మీకు ప్రతినెల రు.1925 వస్తుంది.


# గురుకులాల్లో ఐదో తరగతి లో సీటు సాధించిన విద్యార్థులు 20 లోపు అడ్మిషన్ అవ్వండి.

**టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు**



**జమ్మికుంట,ఏప్రిల్ 12 (ప్రజా స్వరం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఉమ్మడి గురుకులాల నాలుగో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించి వాటి ఫలితాల ఇటీవల ఆన్ లైన్ ద్వారా విడుదల చేయడం జరిగింది.అట్టి పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులు ఈనెల 20 వరకు గడువు ఉన్నందున సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ పొందాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభుకోరారు.సీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,నాలుగో తరగతి వరకు చదివిన పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ టిసిఆధార్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తీసుకువెళ్లి అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు.ఆయా గురుకులాలలో సీటు పొందిన విద్యార్థుల విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాని ఎడల సీటును రద్దు చేయబడుతుందని అట్టి సువర్ణ అవకాశాన్ని సద్వివియోగం చేసుకోవాలని తెలియజేశారు. అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విశాలమైన వసతులునాణ్యమైన విద్య, మెరుగైన ఉచిత వైద్య,రెండు స్కూలు యూనిఫామ్ లు,ఒక పిఈటి డ్రెస్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ కాస్మటిక్ చార్జెస్ ఇస్తూ ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థిపై సంవత్సరానికి సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేశారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పి ఎసి ఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి



**వలిగొండ,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి,అరూరు, మొగిలి పాక,జంగారెడ్డిపల్లి, అప్పారెడ్డిపల్లి, గంగాపురం,గుర్నాథ్ పల్లి,ముద్దాపురం,వెంకటాపురం,చిత్తాపురం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని,నాణ్యమైన వరి ధాన్యాన్ని పిఎ సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అధిక ధరను పొందాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ చైర్మన్ జడి గే బుచ్చయ్య,డైరెక్టర్లు ఆవుల స్వామి,కర్ణ కంటి మల్లేశం,గనబోయిన నరసింహ,ఎస్ పద్మ, సంగిశెట్టిలక్ష్మమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి,లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త బండి రవికుమార్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమ్మరి కనకాచారి,సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి:సిపిఐ(ఎం)
## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**చండూరు,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ఆలస్యమైతుందని రైతులు ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని అంగడిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ కు ఇప్పటివరకు దాదాపు 46 మంది రైతుల నుండి 8000 క్వింటాలు వచ్చాయని,గోనే సంచులు ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు.ఇంకా ధాన్యం రావాల్సి ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని, దీనివలన కాంట వేసే సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని,ప్రభుత్వం కొత్త గోనెసంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు. తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.దీనితో పాటు రైతుకు మద్దతు ధర ఇచ్చి సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్ల కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని,గతంలో బోనస్ జమకాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం అకాల వర్షాల వలన తడిసి రంగు మారిన ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు.అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులకు,హమాలీ కార్మికులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,ఈరటి వెంకటయ్య,బెల్లం స్వామి, ఎఫ్ఎసిఎస్ సీఈవో అమరేందర్ రెడ్డి,వ్యవసాయ అధికారి భార్గవి,సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చింతపల్లి,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** చింతపల్లి మండల పరిధిలో ఉన్న వింజమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నిమ్మ చంద్రయ్య ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పోలే చిన్న,కోశాధికారిగా ఆరెకంటి మురళి మాదిగ,సహాయ కార్యదర్శిగా గార్లపాటి రవిచంద్ర,ఇరిగి కోటేష్,ఆరెకంటి పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులుగా ఆరెకంటి కోటేష్ ఏర్పుల, సంజీవ ఏర్పుల,వీరేష్ వీరిని నూతన కమిటీగా ఎన్నుకోబడడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ పోలే యాదయ్య ఆరెకంటి జంగయ్య,ఆరెకంటి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు ఆరెకంటి మైసయ్య మాజీ ప్రధాన కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ గార్ల ఆధ్వర్యంలో, నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో వింజమూర్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలే యాదయ్య, ఆరెకంటి జంగయ్య,ఆరెకంటి రామకృష్ణ,ఏర్పుల దావలయ్య ఇరిగి శేఖర్ ఏర్పుల జంగయ్య, ఆరెకంటి దావలయ్య ఆరెకంటి విజయ్ కుమార్, ఆరెకంటి సాయి భగత్ ఏర్పుల రాజేందర్ ఏర్పుల పెద్ద, రాములు నిమ్మ శంకరయ్య ఆరెకంటి లాలయ్య నిమ్మ కేతేశ్వర్ ఏర్పుల మైబు ఏర్పుల దావలయ్యా,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఇచ్చిన బిచ్చమే మన అందరికి దక్కుతున్న హక్కులు

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ




**తుర్కపల్లి ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శనివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేయడానికి నా సతీమణి పంపించిందని అన్నారు. గాంధీ ని అనుసరిస్తే గోచి కట్టుకోవాలి. అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు బూటు వేసుకోవాలి భార్య పిల్లలను కూడా పట్టించుకోకుండా ఈ సమాజం కోసం పాటుపడ్డ మహనీయుడు అంబేద్కర్ ని,అంబేద్కర్ తల్లి పేరు సక్వాల్ నా బిడ్డ పేరు పెట్టుకున్నానని తెలిపారు. ఈ గ్రామంలో పుట్టినందుకు గ్రామం గర్వపడే విధంగా బతుకుతున్నానని అన్నారు. మంద కృష్ణ మాదిగ అన్నట్టు నేను దళిత అల్లుణ్ణే. ప్రతి ఇంటికి జై భీమ్ అని రాసి ఉండాలి, హెలికాప్టర్ నేను ఎక్కితే వాళ్ళ కళ్లు మండినయ్ ని అన్నారు. నా సొంత గ్రామ ఈ మాదాపూర్ ఊరు తల రాత మారుస్తా. అంబేద్కర్ ను ఓడగొట్టినా అనగారిన వర్గాల కోసమే బతికిండు అంబేద్కర్ జయంతి దుర్గమ్మ పండుగ చేసినట్టు ప్రతి గ్రామంలో చేయాలన్నారు. మన మహనీయాల చరిత్రను తర్వాత తరాలకు అందించాలి కోరుకుంటూ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను ఆగం ఆగం చేసింది కాంగ్రెస్ పభుత్వం:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- రైతులకు రైతు భరోసా.. పథకం బంద్
- కరెంట్ కోతలు,రైతూ రుణ మాఫీ సగం సగం
- వరంగల్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మొయినాబాద్,ఏప్రిల్ 12 (ప్రజా స్వరం):**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ స్టార్ కన్వెన్షన్ హాల్లో చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం దారెడ్డి వెంకటరెడ్డి మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి అనంతరెడ్డి రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో ఘనంగ జరిగింది.మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలు చేపడుతుంది.మొన్న జరిగిన హెచ్ సి యు నాలుగు వందల ఎకరాల యూనివర్సిటీనీ కబ్జా చేసి మింగాలనుకున్నారు.రైతు బంధుకు కూడా గుడ్ బై చెప్పారు,కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఏమైంది వంద రోజుల్లో ఆరు హామీలు అమలుపరుస్తా అని చెప్పి ఇప్పటివరకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చింది.రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా రోడ్డున పడ్డారు హైడ్రా తెచ్చిన నటి నుండి ఇప్పటికీ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోరున ఏడుస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వనికి ఓటు వేసిన వారందరూ ఇప్పుడు బాధపడుతున్నారు ఇప్పటికైనా మించిపోయింది లేదు వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అమే చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో బరి ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలు నాయకులు ఐదు మండలల బిఅర్ఎస్ పార్టీ అద్యక్షులు గ్రామ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ లోకి అధిక సంఖ్యలో చేరికలు జరిగాయి. యేన్కేపల్లి గ్రామ వృద్ధురాలు తన పింఛను పైసలు 5,000 ఐదు వేల రూపాయలు వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు విరాళంగా ఇచ్చారు.వారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు ద రెడ్డీ వెంకట్ రేడ్డి,మండల అద్యక్షులు, సిద్దెంతి నర్సింహ గౌడ్ జనరల్ సెక్రెటరీ,గణేష్ రెడ్డి,డప్పు రాజు,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,నక్షత్రం జైవంత్,ముదిగొండ శ్రీహరి యాదవ్ మాజీ ఎంపీపీ మొయినాబాద్ మండలం,రవి యాదవ్ మాజీ సర్పంచ్,సుధాకర్ యాదవ్ మాజీ సర్పంచ్,ఏంఎ రావూఫ్,పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్,షాబాద్ రాజ్ కుమార్,రమేష్ కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,పెండ్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ యేన్కేపల్లి గ్రామ అధ్యక్షులు,ఈదులకంటి రవి, కుమ్మరి శ్రీనివాస్,ప్రవీణ్ రెడ్డి, బత్తుల రాజేష్ గౌడ్, ఎలాగని రమేష్ గౌడ్, న్యాలటి విగ్నేష్,చేవెళ్ల సునీల్ ఉప అధ్యక్షులు యేన్కేపల్లి గ్రామం డప్పు కరంచంద్ జనరల్ సెక్రెటరీ,ముదిగొండ సురేష్ యాదవ్,అప్డాపూర్ సునిల్, యెంగని మధు,చేవెళ్ల రాజేందర్,పెండ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల సంఘటన మరువకముందే మరో ఘటన..

- వ్యక్తి గొంతునులిమి దాడి చేసి హతమార్చిన ట్రాన్స్ జెండర్స్
- బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన



**జోగులాంబ గద్వాల జిల్లా,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):** జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ (25) అనే యువకుడు నాతో కలిసి తిరగడం లేదనే నెపంతో, ఈ మధ్యకాలం ఫోన్ మాట్లాడడం లేదని గద్వాలకు చెందిన ట్రాన్స్ జెండర్ శివ (శివాణి) తో పాటు మరో ముగ్గురు ట్రాన్స్ జెండర్స్ కలిసి మల్దకల్ గ్రామానికి చెందిన రామకృష్ణ అనే యువకుడి ఇంట్లో ప్రవేశించి ఇంటిలోపల తలుపులు వేసి ఆ యువకుడిని నోట్లో బట్టపెట్టి గొంతు నులిమి,విచక్షణ రహితంగా దాడి చేయగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో గమనించిన ట్రాన్స్ జెండర్స్ నలుగురు కలిసి ఓ వాహనంలో జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యులకు చూయించగా రామకృష్ణ మృతి చెందాడని వైద్యులు చెప్పడంతో అక్కడినుండి ట్రాన్స్ జెండర్స్ పారిపోవడం జరిగిందని బంధువులు ఆరోపించారు.రామకృష్ణ సోదరి వివాహానికి కుటుంబ సభ్యులు అందరూ వెళ్లడంతో వారితో పాటు రామకృష్ణ కూడా వివాహానికి బయల్దేరే సమయంలో ఈ ఘటన జరిగిందని బంధువులు తెలిపారు. ప్రస్తుతం ట్రాన్స్ జెండర్ (శివాణీ) వారి అమ్మ పోలీసుల అధీనంలో ఉన్నట్లు సమాచారం.. మృతి చెందిన రామకృష్ణకు 4 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం కాగా ప్రస్తుతం ఆయనకు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన రామకృష్ణకుటుంబానికి న్యాయం చేయాలని ఆసుపత్రి ముందు బంధువులు ఆందోళన చేశారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యకి ఘన నివాళులర్పించిన టీజీవో ఖమ్మం జిల్లా శాఖ.

**ఖమ్మం,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**వనజీవి రామయ్య అకస్మిక మృతి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి,అదే విధంగా భారతవనికే తీవ్రనీ లోటు.రామయ్య ఒక సంఘజీవిగా ఈ అవనిలో తనకంటూ ఒక స్థాయిని ఏర్పాటు చేసుకొని తనకు నచ్చిన పని,మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకొని కోటి మొక్కలను నాటి మన దేశపు అత్యున్నత పురస్కారలలో ఒకటైన పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి రామయ్య ఇక లేరు అనే వార్త తెలియగానే,టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి వారి గృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించి,శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా వనజీవి రామయ్య భార్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది.



## మెగా ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**సేంద్రియ ఉత్పత్తులే ఆరోగ్యానికి శ్రేష్టకరం**

ఖమ్మం,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):ఖమ్మం నగరంలోని కవి రాజ్ నగర్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి మెగా ఆర్గానిక్ మేళాను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి శనివారం ప్రారంభించారు.మార్కెట్ లో ఏర్పాటు చేసిన సేంద్రీయ ఉత్పత్తులతో కూడిన స్టాళ్లను పరిశీలించారు. నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సేంద్రియ ఆహారమే ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టకరమని అన్నారు.చిట్టి ముత్యాల బియ్యం,అరకు చాయ్ ను తాము చాలా ఏళ్లుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ స్టాళ్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,మిక్కిలినేని నరేందర్,మంజుల,దీపక్ చౌదరి,టీ ఏ సీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ,ఇమామ్ భాయ్,నాయకులు కళారెడ్డి, దుంపల రవి,ఎయిర్ టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## వాక్ఫ బోర్డ్ సవరణ 2025 ను అమలను నిలిపివేయాలని డిమాండ్ చేసిన సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు


**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 12 (ప్రజా స్వరం):**

సిపిఐ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా వాక్ఫ బోర్డ్ 2025 ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తో ర్లపాటి బాబు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఆనాటి నుంచి ఈనాటి వరకు ముస్లిం మైనార్టీ హక్కుల ను కాలరస్తు వీరిపై దాడులు చేస్తూ లౌకికవాదాన్ని అణచివేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని దానిలో భాగమే వక్స్ బోర్డ్ సవరణ చట్టం 2025 అని అన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం హక్కులను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడి వక్స్ బోర్డ్ 2025 అమలను నిలిపివేయడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి దంతా కృష్ణ,కమిటీ సభ్యులు ఎస్కే కాలేషా,మోర్త,లక్ష్మణరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యస్.బి.ఐ.టి. లో ముగిసిన 10 రోజుల ఆప్టిట్యూడ్ సి.ఆర్.టి. శిక్షణా తరగతులు

**ఖమ్మం,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**ఉద్యోగ సాధనలో కోడింగ్, కమ్యూనికేషన్ తో పాటు ఆప్టిట్యూడ్ కూడా ముఖ్యమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలో 10 రోజుల సి.ఆర్.టి. శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ శిక్షణ ద్వారా విద్యార్థులు సమస్యను చూసే విధానాన్ని మారుస్తుందని తద్వారా పరిష్కారం సులువు అవుతుందని తెలిపారు. కార్పోరేట్ రంగం ప్రాబ్లం సాల్వింగ్ కు ప్రాముఖ్యతనిస్తుందని, విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా అన్ని విధాలా సిద్ధంగా ఉంటారని ఆశించారు. కళాశాలలోని తృతీయ సంవత్సరపు విద్యార్థులకు అందించిన అప్టిట్యూడ్ శిక్షణ ద్వారా టి.సి.యస్. ఇన్ ఫోసిస్,హెచ్.సి.యల్ మరియు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థల ఎంపికలకు విద్యార్థులు అర్హులని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు.టైమ్ అండ్ వర్క్, స్పీడ్ అండ్ డిస్టెన్స్, రేషియో అండ్ ప్రపోరషన్స్ వంటి అనేక అంశాల పై శిక్షణను ఇచ్చినట్లు దీని ద్వారా లాజికల్,ఎనలిటికల్, వెర్బల్ మరియు క్వాంటిటేటివ్ ఎనాలసిస్ పై అవగాహనా కలుగుతుందని వారు తెలిపారు.శిక్షణ పొందిన ప్రతి అంశంపై పరీక్షలు నిర్వహించి విద్యార్థుల స్థాయిని అంచనా వేసామని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు.విద్యార్థులలోని లోటులను పరిశీలించి తదనుగుణంగా శిక్షణలను అందించి మెరుగుపరచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ శివ ప్రవీణ్,నరేష్, దుర్గా ప్రసాద్,రామ్బాబు లతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు,టి.పి.ఒ.యన్. సవిత,కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**ఖమ్మం రూరల్ మండలంలో తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని,కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావి తరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు.అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు,యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని,కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి,మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి,కానుగుల రాధాకృష్ణ,పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్,లింగాల రవికుమార్,కార్పొరేటర్ నిరంజన్,సీపీఐ నేత మౌలానా,బోడా వెంకన్న,పాపా నాయక్,మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై కేసులు ఉపసంహరించుకోవాలని జర్నలిస్ట్ ల డిమాండ్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 12 (ప్రజా స్వరం):**పల్నాడు జిల్లా, మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ మరియు ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, శనివారం చింతలపూడిలో జర్నలిస్టులు గళమెత్తారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే ఆజాద్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ,అంతేకాక అక్టోబర్ 24 11వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ.జస్టిస్ హృషికేష్,గౌ. జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని ఆజాద్ గుర్తు చేశారు.కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై సాక్షి ఎడిటర్ పై,ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కైకలూరు లో న్యూస్ రైట్ పత్రికా ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అమీర్ పాషా,ప్రసాద్ రెడ్డి ముతేశ్వర రావు, కృపావరం గంధం నాగేశ్వరరావు,మూర్తి,ఖలీల్, సంజయ్,సురేష్,రజినీ,కిషోర్, సుధాకర్,వెంకట్,శివ,బాలు పాషి,సునీల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ,ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**యాదాద్రి భువనగిరి జిల్లా,మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు అయిన చెక్కులు రధారపు దానయ్యకు 26 వేలు,చర్క కమలమ్మకు 60 వేలు,మెడబోని ధనమ్మకు 60వేలు, ఎంకటిగళ్ళ మణమ్మకు 60లు,మద్దెల ధనంజయ్యకు 60 వేల రూపాయల చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్,దానయ్య, నర్సింహా చారి,పాండు, రమేష్,శ్రీకాంత్,సిర్పంగి మీనయ్య,గుండు మహేష్, వెంకటగల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో అంగరంగ వైభవంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**నాంపల్లి ఏప్రిల్ 12(ప్రజా స్వరం):**నాంపల్లి మండల కేంద్రంలోహిందూ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీతో జై శ్రీరామ్ అనే నినాదాలు డీజే పాటలతో నాంపల్లి పుర విధులలో అంగరంగ వైభవంగా చేశారుఈ కార్యక్రమంలో పూల వెంకటయ్య,దాచేపల్లి నరసింహ,కోట రఘు నందన్, పెద్దిరెడ్డి అనంత రెడ్డి,నాంపల్లి సంజీవ,నాంపల్లి సతీష్, జైపాల్ రెడ్డి,గంజి సంజీవ, మహేష్ గౌడ్,శ్రీశైలం, రమేష్ , యువకులు,గ్రామ ప్రజలు,వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ వారి కుటుంబాన్ని పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.


**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 12 (ప్రజా స్వరం ):**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అత్త ఘంటా ప్రసాద్ రావ్,అమ్మ అచ్చుమాంబ అకాల మరణం కారణం చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి,అమ్మ అచ్చుమాంబ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుగ్గిన శ్రీను , కుమార్,జీలుగుమిల్లి మండల నాయకులు కూరం వెంకటేశ్వరరావు,డేవిడ్ రాజు,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఈసారి గురి తప్పదు..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న తాజా సినిమా హరిహర వీరమల్లు. ఈ సినిమా విడుదల తేదీపై ఇప్పటికే అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. పలుసార్లు సినిమా డేట్ ఫిక్స్ అన్నా కూడా ఆ తర్వాత వాయిదా పడుతూ వచ్చింది. అయితే ఈ వార్తల మధ్య తాజాగా సినిమా రిలీజ్ డేట్‌పై నిర్మాత కీలక పోస్ట్ ఒకటి పెట్టారు. ఈసారి గురి తప్పదని, అనుకున్న సమయానికే సినిమాను విడుదల చేస్తామని తెలిపారు. రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ వేసవికి ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రకటించినట్లే మే9న ఈ చిత్రం విడుదల కానుందని.. ప్రేక్షకులంతా మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈవిషయాన్ని తెలుపుతూ పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. మొదట ఈ మూవీని మార్చి 28న విడుదల చేయాలని భావించారు. అయితే పవన్ బిజీగా ఉండడంతో దీని చిత్రీకరణ ఆలస్యం అయింది. దీంతో మే 9కు వాయిదా వేశారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడం, ఆయన చిన్న కుమారుడు గాయపడడంతో షూటింగ్ మరింత ఆలస్యం అవుతుందని.. సినిమా మరోసారి వాయిదా పడుతుందని వార్తలు వచ్చాయి. తాజాగా ఒక్క పోస్టర్‌తో వాటన్నిటికీ నిర్మాణసంస్థ ఫుల్‌స్టాప్



పెట్టింది. రెండు భాగాలుగా ఇది రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.



# మరో స్పెషల్ సాంగ్‌లో మిల్కీ బ్యూటీ..!

మిల్కీ బ్యూటీ తమన్నా మరోసారి తన అందాలతో కుర్రకారును కట్టిపడేయాలని ఫిక్స్ అయింది. 'జై లవకుశ' సినిమాలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ఓ స్పెషల్ సాంగ్‌లో అమ్మడు చిందేసింది. ఆ పాట బాక్సాఫీస్‌ను ఓ ఊపుఊపేసింది. అయితే ఇప్పడు మరో స్పెషల్ సాంగ్‌లో నిపించడానికి అమ్మడు రెడీ అయిందని వార్తలు వినిపిస్తున్నాయి. సౌత్ లో స్టార్ హీరోయిన్ అయిన తర్వాత ఆమె ఐటెం సాంగ్స్ చేసింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళంలో కూడా చాలానే చేసింది. అసలే మిల్కీ బ్యూటీ అందాలకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. రీసెంట్ రైడ్-2 సినిమాలో తమన్నా ఐటెం సాంగ్స్ ఫొటోలు కొన్ని లీక్ అయ్యాయి. దీంతో తాజాగా మూవీ టీమ్ నేరుగా నటాషా సాంగ్ ను రిలీజ్ చేసింది. ఇందులో తమన్నా గ్రేస్ మామూలుగా లేదు. తన ఒంపు సొంపులతో ఓ ఊపు ఊపేసింది. యమ హాట్ గా కనిపిస్తూ ఆమె చేసిన డ్యాన్స్ కుర్రాళ్లను ఆకట్టుకుంటోంది. ఇంత ఘాటుగా స్టెప్పులేసిన తర్వాత ఈ సాంగ్ కచ్చితంగా వైరల్ అవుతుందని ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అజయ్ దేవగణ్ హీరోగా, వాణీ కపూర్ హీరోయిన్ గా రాజ్ కుమార్ గుప్తా డైరెక్షన్ లో వస్తున్న మూవీ రైడ్-2. ఈ సినిమాను 2018లో వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్ గా తీస్తున్నారు. ఇందులో తమన్నా ఐటెం సాంగ్ చేయడంతో ఇటు సౌత్ లో కూడా మూవీ గురించి చర్చ

## రెండో పెళ్ళిపై రేణుదేశాయ్ రియాక్షన్ ఇదే..!

తన రెండో పెళ్ళిపై రేణూదేశాయ్ హాట్ కామెంట్స్ చేశారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణు.. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన రెండో పెళ్ళిపై స్పందించారు. ఆమె ఇచ్చిన సమాధానం ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'అసలు నా రెండో పెళ్ళి గురించి మీకెందుకు' అని ప్రశ్నించారు. 'అన్ని అంశాలను పక్కనబెట్టి మరీ.. దీనిపైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారు' అని అడిగారు. "మీడియా వాళ్లు నా రెండో వివాహం విషయమై ఎంతో ఆసక్తిగా ఉన్నారని నాకర్థమవుతోంది. ఇటీవల నేను గంటకు పైగా మాట్లాడిన పాడ్‌కాస్ట్‌లో ఇతర ముఖ్యమైన విషయాల (మతం, బంధాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం) కన్నా కూడా శ్రోతలు నా రెండో పెళ్లికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని మరోసారి నిరూపితమైంది. నేను మీ అందరినీ కోరేది ఒక్కటే. దయ చేసి ఈ 44 ఏళ్ల మహిళ వివాహం విషయం నుంచి మీ దృష్టిని మరల్చండి" అని సూచించారు.



## ఆస్కార్‌లో మరోసారి 'ఆర్ఆర్ఆర్' హవా..!

దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వం వహించిన "ఆర్ఆర్ఆర్" సినిమా 2022లో విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్ నటించారు. ఈ సినిమా తెలుగు ఖ్యాతిని ప్రపంచం మొత్తం తెలిసేలా చేసింది. గత సంవత్సరం ఈ సినిమా "నాటు నాటు" పాటకు ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. తాజాగా మరోసారి ఆస్కార్ రేసులో "ఆర్ఆర్ఆర్" సినిమా నిలిచింది. ఆస్కార్ అకాడమీ ఇప్పుడు స్టంట్స్ విభాగంలో అవార్డులు ఇవ్వనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అయితే, ఆస్కార్ కమిటీ కొత్త కేటగిరీని ప్రకటించే పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ లో "ఆర్ఆర్ఆర్" సినిమాలోని ఒక స్టిల్‌ను ఉపయోగించారు. "ఆర్ఆర్ఆర్"లో రామ్ చరణ్ పులి మీదకు దూకే స్టిల్‌ను ఆస్కార్ కమిటీ ఉపయోగించింది. ఈ క్రమంలో "ఆర్ఆర్ఆర్" సినిమా మరోసారి ఆస్కార్ అవార్డును గెలుచుకునేదని అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆస్కార్ అకాడమీ "ఆర్ఆర్ఆర్" స్టిల్‌ని ఉపయోగించడం పట్ల రాజమౌళి సంతోషం వ్యక్తం చేశారు. వందేళ్ల సుదీర్ఘ సినిమా ప్రయాణంలో స్టంట్‌స్‌కి అవార్డ్ లేకపోవడం అనేది లోటుగా ఉండేది. ఇప్పుడు ఆ లోటు తీరబోతోంది.. ఎంతో మంది ఎదురు చూస్తున్న అకాడమీ అవార్డ్‌ల్లో స్టంట్స్ కేటగిరీని చేర్చడం ద్వారా సరికొత్త చరిత్ర మొదలు కాబోతుందని రాజమౌళి ట్వీట్ చేసారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999